జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజలకోసం
కరీంనగర్
జగిత్యాల - రాజన్న సిరిసిల్ల - పెద్దపల్లి
ఆదివారం 17-8-2025 పేజీలు : 6



## భారీ వర్షాలకు ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

- మున్సిపల్ కమిషనర్ రవీందర్

3 లో..



# జిల్లాలో భారీ వర్షం

**జగిత్యాల, ఆగస్టు 16:** జిల్లా వ్యాప్తంగా శనివారం ఎడతెరిపి లేకుండా భారీ వర్షం కురిసింది. శుక్రవారం రాత్రి నుంచి శనివారం ఉదయం 8.30 గంటల వరకు సగటున 30.9 మిల్లీ మీటర్ల వర్షం కురిసినట్లుగా రికార్డు నమోదైంది. శనివారం ఉదయం 8.30 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు అత్యధికంగా ధర్మపురి మండలం నేరేళ్లలో 61.3 మిల్లీమీటర్లు కురిసింది. ధర్మపురి మండలం బుద్దేశ్‌పల్లిలో 57.3 మిల్లీమీటర్లు, గొల్లపల్లిలో 13.3 మిల్లీమీటరు, అత్యల్పంగా పెగడపల్లిలో 10.5 మిల్లీ మీటర్ల వర్షం కురిసింది. మేడిపల్లిలో 47.3 ఎంఎం, వెల్గటూరులో 44.0 ఎంఎం, సారంగపూర్‌లో 43.5 రాయికల్ మండలం అల్లీపూర్‌లో 41.8 ఎంఎం, కోరుట్లలో 39.3 ఎంఎం, బీర్‌పూర్ మండలం కొల్వాయిలో 37.8 ఎంఎం, బుగ్గారం మండలం సిరికొండలో 34.3 ఎంఎం, రాయికల్‌లో 31.8 ఎంఎం, మెట్‌పల్లిలో 31.0 ఎంఎం, ధర్మపురి మండలం జైనాలో 30.8 ఎంఎం, కోరుట్ల మండలం అయిలాపూర్‌లో 28.5 ఎంఎం, జగిత్యాలలో 26.8 ఎంఎం, ఇబ్రహీంపట్నం మండలం గోదూరులో 25.0 ఎంఎం, మల్యాల మండలం మద్దుట్లలో 24.0 ఎంఎం, కథలాపూర్‌లో 23.3 ఎంఎం, బీమారం మండలం గోవిందారంలో 22.8 ఎంఎం, కొడిమ్యాల మండలం పూడూరులో 21.8 ఎంఎం, మల్లాపూర్‌లో 18.3 ఎంఎం, ంపెగడపల్లిలో 10.5 మిల్లీ మీటర్ల వర్షం కురిసింది.



## ముంపు ప్రాంతాల్లో పర్యటించిన రామగుండం ఎమ్మెల్యే

**గోదావరిఖని , ఆగస్టు 16(ప్రజా జ్యోతి) :** వర్షాకాలం దృష్టిలో పెట్టుకొని రామగుండం నియోజకవర్గంలోని ముంపుకు గురయ్యే ప్రాంతాలలో ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ మక్కాన్ సింగ్ పర్యటించారు.శనివారం తెల్లవారు జాము నుంచి తీవ్రస్థాయిలో వర్షం కురుస్తు న్నప్పటికీ అధికారులు,పార్టీ శ్రేణులతో కలిసి లోతట్టు ప్రాంతాలకు స్వయంగా వెళ్లి అక్కడి పరిస్థితులను పరిశీలించారు.స్థానిక సప్తగిరి కాలనీ,పరిసర ప్రాంతాలలో పరిస్థితిని సందర్శించి అక్కడి ప్రజలను కలిసి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.

6 లో..

## అత్యవసరమైతే తప్ప బయటకు రావద్దు

**భారీ వర్షాల దృష్ట్యా అత్యవసరమైతే తప్ప బయటికి రావద్దు**

**కాంగ్రెస్ మండల అధ్యక్షుడు జలగం ప్రవీణ్**



**తంగళ్ళపల్లి ,ఆగస్టు 16:( ప్రజా జ్యోతి) :** గత కొద్ది రోజులుగా కురుస్తున్న భారీ వర్షాల దృష్ట్యా తంగళ్ళపల్లి మండల ప్రజలు మరియు మత్స్య కారులు అత్యవసరమైతే తప్ప బయటకు రావద్దని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు జలగం ప్రవీణ్ అన్నారు.రాగల 24-48 గంటల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున జిల్లా లోని మత్స్య కారులు ఎవరు కూడా చేపల వేటకు వెళ్ళవద్దని అన్నారు.మానేరు పరివాహక గ్రామాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కోరారు. గ్రామాల్లోని కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు, గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆయా గ్రామాలలో వర్షం వల్ల ఎవరైనా ఇబ్బందులు పడితే వెంటనే అధికారులకు తెలియజేయాలని కోరారు.భారీ వర్షం పడినప్పుడు శిథిల అవస్థలో ఉన్న ఇంట్లో ఎవరు ఉండకూడదని అన్నారు, అలా శిథిలావస్థలో ఇళ్ళు ఉన్నవారు ఉంటే అధికారులకు గానీ లేదంటే మా కాంగ్రెస్ నాయకులకు తెలియజేయాలని కోరారు.కాంగ్రెస్ నాయకులు ఎప్పటికప్పుడు మీ గ్రామాలలో వాడవాడకు తిరుగుతూ గమనించగలరని కోరారు. వర్షం పడినప్పుడు ప్రజలకు ఏదైనా ఎమర్జెన్సీ సహాయం కావాలంటే అధికారులకు గానీ,మీ స్థానిక నాయకులకు గానీ తెలియ చేయాలని కోరారు.

## ఆర్.ఎస్.ఎస్ భారతీయతకు బలమైన అస్తి శిల

**గొల్లపల్లి, ఆగస్ట్16, (ప్రజా జ్యోతి):** భారతదేశం అనేది అనేక మతాలు, కులాలు, భాషలు, సంప్రదాయాల సమ్మేళనం. ఈ వైవిధ్యంలో ఏకత్వం నిలుపుకోవడం చిన్న విషయం కాదు. విదేశీ పాలన వల్ల శతాబ్దాల పాటు మన స్వీయత నలిగిపోయినా, మన సంస్కృతి నిలిచింది. ఈ సంస్కృతిని, ఈ దేశభక్తి విలువలను కాపాడి, సమాజానికి కొత్త దిశ చూపేందుకు 1925లో నాగపూర్ నగరంలో డాక్టర్ కేశవ్ బాలీరామ్ హెడ్గేవార్ రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ (ఆర్.ఎస్.ఎస్) ను స్థాపించారు.చారిత్రక పునాదులుఆ సమయంలో దేశం స్వాతంత్ర్య పోరాటంలో ఉన్నప్పటికీ, మన సమాజంలో విభజనలు ఎక్కువయ్యాయి. కులం, మతం, వర్గం పేరుతో ప్రజలు విడిపోయారు. విదేశీ సంస్కృతులు మనలోకి చొరబడ్డాయి. అలాంటి సమయంలో ఆర్.ఎస్.ఎస్. ఒక కొత్త మార్గం చూపింది. ఇది రాజకీయ పార్టీ కాదు, మత సంస్థ కాదు. ఇది సమాజంలో ప్రతి వ్యక్తిని క్రమశిక్షణతో, దేశభక్తితో తీర్చిదిద్దే శిక్షణా వేదిక.ఆర్.ఎస్.ఎస్. శాఖలు కేవలం కాయిక వ్యాయామాలు చేసే స్థలాలు కావు. అక్కడ చిన్నపిల్లల నుండి పెద్దవారివరకు అందరూ కలిసి ఆడే ఆటలు, పాటించే క్రమశిక్షణ, చెప్పబడే చరిత్ర %-% ఇవన్నీ మనసులో జాతీయ భావాన్ని నాటుతాయి. ఒక సంవత్సరం పాటు శాఖలో పాల్గొన్న వ్యక్తి శారీరకంగా దృఢుడవుతాడు, మానసికంగా స్థిరుడవుతాడు, ఆధ్యాత్మికంగా ఉన్నతుడవుతాడు. అతనిలో భయం తొలగిపోతుంది. "నాది" అనే భావం పోయి "మనది" అనే సమిష్టి దృక్పథం పెరుగుతుంది.స్వాతంత్ర్యం తరువాత నుండి నేటి వరకు ఆర్.ఎస్.ఎస్. అనేక సేవా కార్యక్రమాలలో ముందుండింది. 1971లో యుద్ధ శరణార్థులకు సహాయం, 1975లో అత్యవసర పరిస్థితుల్లో ప్రజలకు ధైర్యం చెప్పడం, 1999 కందహార్ విమాన అపహరణలో బాధిత కుటుంబాల పక్కన నిలబడటం, గుజరాత్ భూకంపం, ఉత్తర్జి తుఫాన్, కేరళ వరదలు వంటి సహజ విపత్తుల్లో సహాయక చర్యలు ప్రతి సందర్భంలో ఆర్.ఎస్.ఎస్. సేవకులు ముందుందారు.గొల్లపల్లి పరిసరాల్లో కూడా యువత శాఖల్లో పాల్గొని సమాజ సేవ చేస్తున్నారు. పాఠశాలలు శుభ్రం చేయడం, రక్తదానం, పర్యావరణ పరిరక్షణ, చెట్ల నాట్లు, రోడ్డు ప్రమాద బాధితులకు సహాయం ఇవన్నీ ఆర్.ఎస్.ఎస్. స్వయంసేవకుల కృషితో జరుగుతున్నాయి. ఈ పనులు చూసినప్పుడు ప్రజలు ఒక స్పష్టతకు వస్తారు: ఆర్.ఎస్.ఎస్. అనేది మతపరమైనది కాదు, దేశపరమైనది.మతం కాదు దేశం లక్ష్యం. హిందువు, ముస్లిం, క్రైస్తవుడు, సిక్కు ఎవరు అయినా భారత మాత సంతానమే. ఆర్.ఎస్.ఎస్ కూడా అదే చెబుతుంది. మతం, కులం, వర్గం మించి మనందరం భారతీయులమే. ప్రతి ఒక్కరిలో దేశభక్తి, క్రమశిక్షణ, సేవా భావం పెంచడం ఈ సంస్థ లక్ష్యం.ప్రస్తుతం యువతలో క్రమశిక్షణ, దేశభక్తి, సమాజ సేవ తగ్గిపోతున్నాయి. టెక్నాలజీ, వ్యక్తిగత స్వార్థం, మత్తు పదార్థాల వాడకం వంటి సమస్యలు పెరుగుతున్నాయి. అలాంటి సమయంలో యువతను సరైన దారిలో నడిపించేది ఆర్.ఎస్.ఎస్. మాత్రమే. ఇది వారిని మంచి పౌరులుగా, సమాజానికి ఉపయుక్తమైన వారిగా తీర్చిదిద్దుతుంది.ఒక మాటలో చెప్పాలంటే, ఆర్.ఎస్.ఎస్. అనేది రాజకీయ పార్టీ కాదు, మతపరమైనది కాదు. ఇది భారతీయతకు బలమైన అస్తి శిల. వ్యక్తి వికాసానికి, సమాజ అభివృద్ధికి, దేశ సమైక్యతకు మార్గం చూపే శక్తి.

## భారీ వర్షాల దృష్ట్యా గోదావరి పరివాహక ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**రా%శీ% నర్సింహారెడ్డి సిఐ ధర్మపురి**

**ధర్మపురి, ఆగస్ట్16,ప్రజాజ్యోతి:**ఎగువన కురుస్తున్న వర్షాల వల్ల కడెం ప్రాజెక్టు నుండి 12 గేట్లు ఎత్తి వరద నీటిని గోదావరి నదిలోకి విడుదల చేయడం జరిగింది కాబట్టిగోదావరి నది పరివాహక ప్రాంత వ ం ం ం ల ా ల ై న ధర్మపురి,వెల్లటూర్ మండల ప్రజలకు తెలపనైనది ఏమనగా 2025 ఆగస్ట్ 16 శనివారం రోజున ఉదయం నుంచి భారీగా కురుస్తున్న వర్షాల దృష్ట్యా కడెం ప్రాజెక్టు నుండి ఉదయం 10 .గంటలకు 12 గేట్లు ఎత్తి నీటిని కిందికి వదిలినారు. ఈ సందర్భంగా స్థానిక ధర్మపురి ఎస్సైలు ఉదయ్ కుమార్, రవికుమార్ తో కలిసి ధర్మపురి గోదావరి నదిని పరిశీలించారు. ఈ సందర్భంగా సిఐ రాంనరసింహారెడ్డి మాట్లాడుతూ గోదావరి నది ఉధృతంగా ప్రవహిస్తున్నందువల్ల ప్రజలకు తెలియజేయునది ఏమనగా ఎట్టి పరిస్థితుల్లో గోదావరి నదిలోకి స్నానమాచరించడానికి గాని, పశువులను మేపడానికి గాని, చేపలు పట్టడానికి గాని వెళ్లకూడదని అని తెలిపారు ప్రజలకు ఎవరికైనా ఎలాంటి సమాచారం ఎలాంటి సమయంలోనైనా డయల్ 100 కి ఫోన్ చేయగలరు అని తెలిపారు.



# త్రివర్ణపతాకాన్ని అవమానించిన వ్యక్తిపై చర్యలు తీసుకోవాలి

**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి,( ప్రజాజ్యోతి), ఆగస్టు 16:** త్రివర్ణపతాకాన్ని అవమానించిన వ్యక్తిపై చర్యలు తీసుకోవాలని బిజెపి నాయకులు శనివారం పెద్దపల్లి పోలీసుస్టేషనులో ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా బిజెపి మండల అధ్యక్షుడు వేల్పుల రమేష్ మాట్లాడుతూ, స్వతంత్ర దినోత్సవం సందర్భంగా పెద్దపల్లిలోని చింతలవాడలో బీడీ కాంట్రాక్టరు మొహమ్మద్ అంజద్ కుమారుడు మొహమ్మద్ నయ్యార్ చెప్పులు వేసుకుని జాతీయజెండాను ఎగురవేయడం జరిగిందని తెలిపారు. ఆ వీడియోలను సోషల్ మీడియాలో పోస్టు చేయడముతో విషయం వెలుగులోకి వచ్చిందని రమేష్ తెలిపారు. జాతీయజెండాను అవమానించే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని లిఖితపూర్వక ఫిర్యాదు చేయడం జరిగిందని రమేష్ వివరించారు. ఫిర్యాదు చేసిన వారిలో బిజెపి నాయకులు కావేటి రాజగోపాల్, పోల్సాని సంపత్ రావు, గుడ్ల సతీష్ తదితరులు ఉన్నారు.



# గుజ్జుల నాయకత్వంలో పెద్దపల్లిని కైవసం చేసుకుంటాం

**-ఘనంగా మాజీ ఎమ్మెల్యే రామక్రిష్ణారెడ్డి జన్మదినం**

**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి,,(ప్రజాజ్యోతి) ఆగస్టు16:** భారతీయ జనతా పార్టీ మాజీ ఎమ్మెల్యే గుజ్జుల రామక్రిష్ణారెడ్డి నాయకత్వంలో పెద్దపల్లిలో కమలం జెండా ఎగురవేస్తామని బిజెపి నాయకులు ధీమా వ్యక్తం చేశారు. శనివారం గుజ్జుల 66వ జన్మదినాన్ని పురస్కరించుకొని ఆయన నివాసంలో కార్యకర్తలు, అభిమాను వేడుకలు చేపట్టారు. ఈ సందర్భంగా భారీపూలమాలతో ఆయనను సన్మానించారు. ఈ సందర్భంగా గుజ్జుల మాట్లాడుతూ, నిజాయతి, నిబద్ధత, క్రమశిక్షణ గల బిజెపి పార్టీలో పనిచేయడం గొప్ప అనుభూతిని ఇచ్చిందన్నారు. అందుకుతగ్గట్టే ఏమీ ఆశించకుండా నిస్వార్థంగా దేశంకోసం ధర్మంకోసం పనిచేసే కార్యకర్తలతో కలిసి పనిచేయడానికి మించి ఇంకేమీ ఆశించగలమని అభిప్రాయం వ్యక్తం చేశారు. తనపట్ల నాయకులు కార్యకర్తలు, అభిమానులు చూపిస్తున్న ప్రేమకు నిజంగా పేర్కొంటూ ఉద్వేగానికి లోనయ్యారు. రాబోయే ఎన్నికల్లో కార్యకర్తల గెలుపుకు శక్తివంచన లేకుండా కృషి చేస్తానని మరోసారి ప్రకటించారు. అంతకుముందు కార్యకర్తలు ఏర్పాటు చేసిన భారీ కేకును కట్ గుజ్జుల కట్ చేశారు. జెండా చౌరస్తాలో బాణాసంచా పేల్చి, మిఠాయిలు పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో నాయకులు కందుల సంధ్యారాణి, పల్లె సదానందం, పర్శ సమ్మన్న, వెళ్ళంపల్లి శ్రీనివాసరావు, జంగా చక్రధర్ రెడ్డి, అక్కెపల్లి క్రాంతి కుమార్, బెజ్జకి దిలీప్ కుమార్, ఎండి ఫహీం, చాతరాజు నరేష్, రాజం కొమురయ్య, మౌటం నర్సింగం, చాతరాజు రమేష్, బండ కరుణాకర్, అమిరిశెట్టి రమేష్, తూడి రవీందర్, అడిచర్ల స్వతంత్ర్య కుమార్, మోర మనోహర్, మేరుగు రవీందర్, ఊషణ అన్వేష్, కాసనగొట్టు విజయ్, ముస్త్యాల సంతోష్, వేల్పుల లక్ష్మీనారాయణ, తదితరులు పాల్గొన్నారు.



# దోనూరులో విషాదం మేకలు మేపుతూ కాలువలో జారి మరణించిన వ్యక్తి

**గొల్లపల్లి, ఆగస్టు 16, 2025 (ప్రజా జ్యోతి):** ధర్మపురి మండలం దోనూరు గ్రామంలో ఈరోజు విషాద ఘటన చోటుచేసుకుంది. గ్రామానికి చెందిన మానం చంద్రయ్య (59), చిన్నయ్య కుమారుడు, మేకలు కాస్తూ జీవనం కొనసాగిస్తున్నాడు.

ఈరోజు మధ్యాహ్నం సుమారు మూడు గంటల సమయంలో ఇంటి నుంచి మేకలు మేపేందుకు బయలుదేరి, దోనూరు శివారు భీమన్న గుట్ట సమీపంలో మేకలు మేపుతుండగా, ప్రమాదవశాత్తు ఎస్సారెస్పీ పిల్ల కాలువలో జారి పడి అక్కడికక్కడే మరణించాడు.

ఈ సంఘటనపై మృతుడి భార్య నర్సవ్వ ఫిర్యాదు మేరకు ధర్మపురి పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.



# మామిడిపల్లి లో ఉట్టికొడుతున్న యువకులు ఊరురా ఉట్టి కొట్టు వేడుక



**కోనరావుపేట:ఆగస్టు.16(ప్రజా జ్యోతి):** మండలంలోని మామిడిపల్లి గ్రామంలో శ్రీ కృష్ణాష్టమి వేడుకల్లో భాగంగా ఊరురా ఉట్టికొట్టే కార్యక్రమం అత్యంత వైభవంగా జరిగింది. చిన్నారులు గోపికల వేషాధారణలో అలరించగ, డిజే పాటలతో నృత్యాలు చేస్తూ ఆకట్టుకున్నారు. యువకులు ఆనందోత్సవాల మధ్య ఉట్టికొట్టే వేడుకలో ఉత్సాహంగా పాల్గొన్నారు. మామిడిపల్లి గ్రామంలో అరె సంఘము ఆధ్వర్యంలో వేడుకలు జరిగాయి. మహిళలు, ప్రజాప్రతినిధులు, గ్రామస్థులు పాల్గొని స్వీట్ పంపిణీ చేశారు. ఎస్ఐ కె ప్రశాంత్ రెడ్డి వేడుకలు వద్ద ఎలాంటి అవాంచనియా ఘటనలు చోటు చేసుకోకుండా పోలీసు బందో బస్తూ నిర్వహించారు.

## దొంగలను అరెస్ట్ చేసిన పోలీసులు



**జగిత్యాల అర్బన్, ఆగష్టు 16,(ప్రజాజ్యోతి):** జగిత్యాలలో ముగ్గురు దొంగలను అరెస్ట్ చేసిన రూరల్ పోలీసులు వారి నుంచి 12 తులాల బంగారం, ఒక కారు, రూ.15 వేల నగదు, 3 సెల్ ఫోన్లను స్వాధీనం చేసుకున్న పోలీసులు.మీడియా సమావేశం ఏర్పాటు చేసి వివరాలు వెల్లడించిన జగిత్యాల డీఎస్పీ రఘు చందర్.నేరస్తులు: వనం పాపయ్య, వనం రాము, దాసరి రవిని అరెస్ట్ చేసిన పోలీసులు.జగన్నాథం కృష్ణ అనే నిందితుడు పరారీలో ఉండగా వెతుకుతున్న పోలీసులు.

## ఘనంగా లక్ష్మీ నరసింహస్వామి కల్యాణం



**జగిత్యాల టౌన్, ఆగస్ట్ 16, ప్రజాజ్యోతి:** జగిత్యాల పట్టణంలోని కూరగాయల మార్కెట్ సమీపంలో కొలువై ఉన్న శ్రీ లక్ష్మీ నరసింహస్వామి వారి ఆలయంలో నాయి బ్రాహ్మణ సంఘము వారి ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం శ్రావణమాసం చివరి శనివారం రోజున నిర్వహించే శ్రీ లక్ష్మీ నరసింహస్వామి వారి కళ్యాణ న్ని ఘనమగా నిర్వహించారు వర్షాన్ని కూడా లెక్క చేయకుండా ఈ కళ్యాణ నికి భక్తులు అధిక సంఖ్యలో విచ్చేసి విజయవంతం చేశారు.

## నేడువిద్యుత్ సరఫరా నిలిపివేత

జగిత్యాల పట్టణంలో టౌన్ 2 సెక్షన్ పరిధిలో 2025 ఆగస్ట్17 ఆదివారం ఉదయం 09 :00 నుండి 11:00 గంటల వరకు 11 కే వి టవర్ ఫీడర్ పై చెట్ల కొమ్మల తీసివేసే కారణముగా ఎస్ కే ఎన్ ఆర్ డిగ్రీ కాలేజ్, శంకులపల్లి, బీరయ్య గుడి, నాగులమ్మ గుడి, శివాజీ వాడ,హనుమాన్ వాడ, పోచమ్మ వాడ, కొత్తవాడ, గంజ్ స్ట్రీట్, టవర్ సర్కిల్ ,శివ వీధి, లడ్డు ఖాజా హోటల్, ఉస్మాన్పుర, గల గల ఏరియా,సుతరిపేట, ఏరియాలో విద్యుత్ సరఫరా అంతరాయం ఏర్పడుతుంది. కావున వినియోగదారులు గమనించి సహకరించ గలరు అని జగిత్యాల డివిజనల్ ఇంజనీర్ కే. గంగారాం తెలిపారు.

## మృతురాలి కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం

**మల్యాల ,ఆగస్టు 16, ప్రజా జ్యోతి:** ముత్యంపేట గ్రామానికి చెందిన మృతురాలి కుటుంబాన్ని ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం శనివారం పరామర్శించారు. సంత వసంత శుక్రవారం ప్రమాదవశాత్తు తన వ్యవసాయం బావిలో జారిపడి మృతి చెందింది. సంత వసంత అకాల మరణానికి సంతాపం తెలిపి వారి కుటుంబ సభ్యులను ఎమ్మెల్యే డాక్టర్ మేడిపల్లి సత్యం పరామర్శించారు. ఎమ్మెల్యే వెంట దొంగ ఆనందరెడ్డి ,దారం ఆదిరెడ్డి, బత్తిని శ్రీనివాస్ గౌడ్ తదితరులు ఉన్నారు.



# ఆడపిల్ల అంటే ఆట బొమ్మ కాదు నీకు జన్మనిచ్చే అమ్మ

- ఆడవారిని గౌరవిద్దాం మన సంస్కృతి ని కాపాడుకుందాం
- ఆడ పిల్లలను రక్షించుకుందాం సృష్టిని కపడుదాం
- రావాలి రావాలి మగవారి చెడు భావనలో మార్పు రావాలి - చేయి చేయి కలుపుదాం ఆడపిల్లలని కాపడుదాం



**జగిత్యాల, ఆగస్ట్16,ప్రజాజ్యోతి:** అమ్మాయి లోనే అమ్మ అనే పదం దాగున్నప్పుడు ప్రతి అమ్మాయి తన జీవితంలో తప్పక అమ్మగా మారాలి మారితీరాలిఅయితే అది అసాధ్యం మాత్రం కాదు వివాహం చేసుకున్నప్పుడు. చదువుకోవడం ఉద్యోగం చెయ్యడం ఎలాగో అలాగే వివాహం చేసుకుని తీరాలి. బాగా చదువుకుని నాలుగు డబ్బులు సంపాదించినంత మాత్రాన అమ్మాయి శరీరాకృతిలో మార్పురాదు ప్రకృతి ధర్మాలను ఆచరించక తప్పదు ఋతుచక్రాన్ని తప్పించుకోజాలదుఅమ్మ కావడం కోసమే అసలు వివాహ వ్యవస్థ ఏర్పడింది పెళ్ళైన స్త్రీ కి సమాజంలో ఒక గౌరవం విలువ వుంటాయి భర్త రక్షకుడిగా వుంటూ పెళ్ళికాకముందు అమ్మాయి తల్లిదండ్రులు భాద్యతను వారిప్రేమను భర్త ద్వారా పొందగలుగుతుంది స్త్రీ అంతేకాదు ఒక మంచి స్నేహితుడు కూడా లభ్యమవుతాడుస్త్రీ శృంగార జీవితం గడపడానికి భర్త అత్యంత అవసరం ఎంత చదువు చదువుకుని పెద్ద ఉద్యోగాలు చేసినా సిగ్గు ఆడదానికి ఆభరణం అందుకే శృగారం లోకూడా భర్త ఆక్టివ్ పార్ట్ తీసుకుని ఆమె మాతృమూర్తి గా మారడానికి సహకరిస్తాడు.భర్తను తక్కువగా చూసిన భార్యలు జీవితంలో యెన్నో విషయాల్లో బొక్కబోర్లా పడ్డారు.స్త్రీ పురుషులు ప్రకృతి సృష్టి వారి ద్వారానే సృష్టి జరుగుతోంది అది ఆపడం మహా పాపం అపచారంలేని పోని అనుమానాలు పురుషుడు అంటే ఏదో రాక్షసుడిని చూసినట్లుచూడడం మానుకోవాలి అన్నివిషయాల్లో కలసి మేలసి వుండాలి ఈ మగడు నావాడు అని ఈ స్త్రీ నాది అని మనసావాచా అనుకున్నప్పుడు మధ్యలోవచ్చే చిన్నచిన్న బేధాభిప్రాయాలు నీటి బుడగలాంటివి ప్రేమ అనురాగం ఆప్యాయత వున్నచోట యేదైనా సాధ్యమేర్య అనేది భర్తకు భర్త అనే వాడు భార్యకు లభించిన అపురూప అసమాన వెకట్టకట్టలేని సంపద ఆసంపద వివాహరూపంలో లభిస్తుంది జీవితంలో చివరివరకు మీకు తోడునీడగా వుండేది కేవలం భార్యకు భర్త భర్తకు భార్య మాత్రమే తల్లితండ్రులు మేమే అనుకుంటే వారంత తెలివితక్కువ వాళ్లు ఎవ్వరు వుండరు.బిడ్డ కడుపున పడినప్పటినుండి ప్రసవించేవరకు ఎన్నో కష్టాలు పడుతుంది ఒక భార్యఎందుకోతెలుసా కేవలం అమ్మతనం పొందడంకోసం అమ్మాఅని పిలిపించుకోవడం కోసం అది కేవలం వివాహం ద్వారా మాత్రమే లభ్యం అని నేటి యువతరం గ్రహించిననాడు వివాహాలు సునాయాసంగా అతిసులువుగా జరిగిపోతాయి.డబ్బుతో కొనలేని చాలా వున్నాయి దాంట్లో మొట్టమొదటిది ఆలుమగల అన్యోన్యత దాని ద్వారా లభించే ప్రయోజనాలు అని గ్రహించండిఅనుభవజ్ఞులైన తల్లితండ్రులారా మీ పిల్లల వివాహానికి ముందడుగు వెయ్యండి ఆడపిల్ల ఇంటికి మహాలక్ష్మి అంటారు...తాను పుడితే తండ్రి కళ్ళల్లో కాంతులు పూస్తాయి...తాను నడయాడిన నట్టిల్లు సిరులు విరబూస్తాయి...మరి ఎందుకు ఈ చిన్న చూపు తాను అంటే...శరీర బలంలో మగవాడి కన్నా తక్కువ కావొచ్చు ...కానీ బుద్ధి బలంలో మానసిక బలంలో మగవారి కన్నా మిన్న...ఆడపిల్లని కాపాడుకుందాము...తనకు చేయొత నిచ్చి ఆకాశపు అంచుల్ని తాకిద్దాము ..మన భారాన్ని మోస్తున్న భూదేవి కూడా ఒక ఆడదే...త్రిమూర్తులును జన్మనిచ్చిన ఆదిశక్తి కూడా ఒక ఆడదే...చేసిన పాపాలు వదిలించ కోవడానికి గంగలో మునక బి వేసేది కూడా ఒక ఆడదే...ఆడపిల్ల సృష్టికి మూలం...ఆడదే ఆధారం...మన కధ ఆడనే ఆరంభం...ఎంతటి ధీరుడు సూరుడు మగధీరుడు అయిన ఆడదాని పెంపకంలో పెరగాల్సిందే...విద్య బుద్దులు నేర్చుకోవాల్సిందే...ఆడపిల్ల పుట్టింది కదా అని మీరు బాధపుడుతూ తనని ఎడిపించకండి...తను కంట కన్నీరు రానియ్యకండి...మంచి విద్య బుద్దులు నేర్పించి ఆకాశమే హద్దుగా ఎదగనియ్యండి...మీకు అంత శుభమే జరుగుతుంది...ఆడళ్ల మీకు జోహార్లు...ఓపిక... ఒద్దికా మీ పేర్లు...మీరు ఒకరి కంటే ఒకరు గోప్పోళ్ళు..బి మల్లికార్జున దీక్షిత్ ప్యామిలీ కౌన్సిలర్ %ం% కౌన్సిలింగ్ సైకాలజిస్ట్ సెల్ 91333 20425

# భారీ వర్షాలకు ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**-మున్సిపల్ కమిషనర్ రవీందర్**



**కోరుట్ల ఆగస్ట్ 16 ప్రజాజ్యోతి ప్రతినిధి:** భారీ వర్షాలు కురుస్తున్నా నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కోరుట్ల మున్సిపల్ కమిషనర్ రవీందర్ సూచించారు. పట్టణములోని మద్దుల, తాళ్ళ చెరువు ప్రాంతాలలో మున్సిపల్ కమిషనర్ పర్యటించి చెరువుల ప్రాంతాలలో నీటి ప్రవాహం ఎక్కువగా ఉన్నందున ఆ ప్రాంతాలలో ఎవరు వెళ్ళకుండా బారికేడ్లు ఏర్పాటు చేశారు.లోతట్టు ప్రాంతాల్లో, శిథిలావస్థలో ఉన్న భవనాలలో ఖాళీ చేసి సురక్షిత ప్రాంతాలకు వెళ్ళాలని పేర్కొన్నారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ ముందస్తు చర్యలలో భాగంగా వరద బాధితులకు పునరావాస కేంద్రముగా కటుకం సంగయ్య ఫంక్షన్ హాల్ ఏర్పాటు చేశారని తెలుపారు.భారీ వర్షాల కారణంగా మరేదైనా కారణం ప్రజలకు ఇబ్బందులు తల ఎత్తిన కోరుట్ల మున్సిపల్ కార్యాలయములో హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేశారని ప్రజలు అత్యవసర పరిస్థితుల్లో ఈ క్రింది మున్సిపల్ అధికారుల నెంబర్ వినియోగించుకోవాలని కోరారు. 9949565606,9849907961, కాంట్రోల్ రూం నెంబర్ 9100039255 ఈ పరిశీలనులో మున్సిపల్ కమిషనర్ రవీందర్ తో పాటు, అధికారులు, సిబ్బంది ఉన్నారు.



# ఘనంగా శ్రీ కృష్ణాష్టమి వేడుకలు

**జగిత్యాల,ఆగస్టు 16, (ప్రజాజ్యోతి) :**
సృష్టి స్థితి కారుడైన శ్రీకృష్ణుడి జన్మ దినాన్ని కృష్ణాష్టమి గా వేడుక చేసుకుంటారు. శ్రావణ బహుళ అష్టమి రాత్రి రోహిణీ నక్షత్రంలో శ్రీకృష్ణుడు జన్మించాడు. కృష్ణాష్టమిని గోకులాష్టమి, అష్టమి రోహిణి, శ్రీకృష్ణ జన్మాష్టమి, శ్రీకృష్ణ జయంతి,శ్రీ జయంతి,సాతం ఆతం, జన్మాష్టమి - ఇలా రకరకాలుగా వ్యవహరిస్తారు.శ్రీకృష్ణ జన్మాష్టమి రోజున కృష్ణుడు ఇంట్లోకి రావాలని ఆశిస్తూ వాకిట్లో బియ్యపిండి లేదా ముగ్గుతో బాల గోపాలుడి పాదాలను తీర్చిదిద్దడంతో పండుగ వాతావరణం మొదలవుతుంది. ద్వారాలకు మామిడాకులు, వివిధ పూవులతో తోరణాలు కట్టి, కృష్ణుని విగ్రహాన్ని తడి వస్త్రంతో శుభ్రపరచి, చందనం, కుంకుమలతో తిలకం దిద్దుతారు. కృష్ణుని విగ్రహాన్ని, పూజా మందిరాన్ని పూవులతో అలంకరిస్తారు. అక్షింతలు, ధూపదీపాలతో పూజిస్తారు.పాయసం, వడపప్పు, చక్రపొంగలి లాంటి ప్రసాదాలతో బాటు శొంఠి, బెల్లంతో చేసిన పానకం, వెన్న, మీగడ, పాలు నైవేద్యంగా పెడతారు. ముఖ్యంగా అటుకులను తప్పనిసరిగా సమర్పిస్తారు. కృష్ణుడికి కుచేలుడు ప్రేమగా అటుకులను ఇచ్చాడు. ఆ అటుకులు తీసుకుని, కుచేలునికి సర్వం ప్రసాదించాడు గనుక, ఈ పర్వదినాన బెల్లం కలిపిన అటుకులను పూజలో తప్పకుండా ఉంచుతారు.శ్రీకృష్ణ జన్మాష్టమిని పురస్కరించుకుని, అష్టమి నాడు ఉపవాసం ఉండి, నవమి ఘడియల్లో పారణతో ముగిసారు. ఇందియాలను అదుపులో ఉంచుకోవాలి అని ఉపవాసం చేస్తుంటారు. కొందరు తమ తమ పిల్లల్ని శ్రీకృష్ణుని, గోపికల వేషధారణలతో ముస్తాబు చేసి పండుగ వాతావరణాన్ని తలపించే విధంగా పండగను



చేసుకుంటారు.తులసిని సమర్పించాలి.శ్రీ కృష్ణాష్టమి రోజున నైవేద్యాలు లేని పూజ అసంపూర్ణమని పండితులు చెబుతారు. అందుకే ఈ పండుగ పూట మీరు ఏ ప్రసాదం చేసినా, అందులో తులసి దళాన్ని తప్పనిసరిగా సమర్పించాలి. ఎందుకంటే తులసి శ్రీ క్రిష్ణుడికి ఎంతో ప్రీతికరమైనది. ఈ పండుగ వేళ తులసి దళాన్ని సమర్పించడం వల్ల కన్నయ్య అనుగ్రహం సులభంగా దొరుకుతుందని చాలా మంది నమ్ముతారు. అలాగే రక్షా బంధన్ రోజున శ్రీకృష్ణుడికి రాఖీ ఎలా కడతారో.ఈ పండుగ పూట శ్రీ క్రిష్ణుడికి, బలరాముడికి రాఖీ కట్టాలి. అదే విధంగా కన్నయ్యకు ఇష్టమైన మల్లెపువ్వులు, పారిజాతం లేదా దేవగాని పువ్వులను సమర్పించాలి. శ్రీకృష్ణుని పూజలోనూ వీటిని వాడొచ్చు.శ్రీ కృష్ణాష్టమి రోజున ధార్మిక స్థలానికి వెళ్లి మీ సామర్థ్యం మేరకు పండ్లు, ధాన్యాలు, బట్టలను దానం చేయాలి.

# గొల్లపల్లిలో కృష్ణాష్టమి ఉత్సవాలు ఘనంగా





**గొల్లపల్లి, ఆగస్టు 16, (ప్రజా జ్యోతి):**
గొల్లపల్లి గ్రామంలో శ్రీ కృష్ణాష్టమి ఉత్సవాలు భక్తిపూర్వకంగా, ఘనంగా జరగడం ద్వారా గ్రామ ప్రజలకు ఆధ్యాత్మిక ఆనందాన్ని అందించింది. గ్రామంలోని ప్రధాన దేవాలయం మరియు పరిసర ప్రాంతాలు పూలతో అలంకరించబడి, కాంతులలో మెరిసిపోయాయి.సాయంత్రం ప్రారంభమైన భక్తి కార్యక్రమాల్లో భక్తిగీతాలు, నృత్యాలు, కృష్ణుని లీలలను ప్రతిబింబించే నాటకాలు ప్రధాన ఆకర్షణగా నిలిచాయి. బాలకృష్ణుని అల్లికలు, బల్ల చిత్రాలు ఉత్సవాన్ని మరింత అందమైనదిగా మార్చాయి.ఈ ఉత్సవాన్ని విజయవంతంగా నిర్వహించడంలో పోలీస్ సబ్ ఇన్స్పెక్టర్ శ్రీ ఎం. కృష్ణసాగర్ రెడ్డి గారు మరియు వారి బృందం కీలక పాత్ర పోషించారు. భక్తుల సురక్షత, ట్రాఫిక్ నియంత్రణ, భక్తి కార్యక్రమాల సమయపాలలో, వారు పూర్తి నిబద్ధతతో వ్యవహరించారు. వారి సహకారంతో ఉత్సవం శాంతియుతంగా కొనసాగింది.గ్రామ పెద్దలు, యువత, మహిళలు, వృద్ధులు అందరూ కలిసి ఉత్సవంలో పాల్గొని ఆధ్యాత్మిక ఆనందాన్ని పంచుకున్నారు. ఈ కృష్ణాష్టమి ఉత్సవం ద్వారా గ్రామంలో ఆధ్యాత్మిక, సాంస్కృతిక, సామాజిక పునరుజ్జీవనానికి మంచి అవకాశమైంది. భక్తి, ఆనందం, కలయికతో జరిగిన ఈ ఉత్సవం గొల్లపల్లి గ్రామానికి సాంప్రదాయ పరిరక్షణలో ఒక గుర్తింపు చిహ్నంగా నిలిచింది.

# చినుకు పడితే చిత్తడే.. రోడ్డుపై ప్రయాణించేందుకు అవస్థలు



**కొడిమ్యాల,ఆగస్టు 16,(ప్రజాజ్యోతి):**
మండలం కొండాపూర్ గ్రామంలో బొళ్ళెం చెరువు గ్రామానికి వెళ్లే దారి చినుకు పడితే చిత్తడిగా మారుతుంది.చిన్నపాటి వర్షాలకు రోడ్డు బురదమయంగా మారి నీరు నిలిచిపోతుంది.దీంతో ఆ దారిన ప్రయాణించే వారు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.
ఈ సందర్భంగా గ్రామ యువకులు నిలిచిపోయిన నీటిని తొలగించడం జరిగింది.
ఇప్పటికైనా అధికారులు స్పందించి పూర్తిస్థాయిలో రోడ్డు మరమ్మతులు చేయించి,డ్రైనేజీ నిర్మించాలని ప్రజలు కోరుతున్నారు.

# ప్రజావాణిలో ఫిర్యాదు చేసిన ఫలితం లేదు

**కొడిమ్యాల,ఆగస్టు 16,(ప్రజాజ్యోతి):**మండలం నల్లగొండ శ్రీలక్ష్మీ నర్సింహస్వామి ఆలయంలో స్వీపర్ అర్చిత సేవలు విక్రయిస్తున్నట్లు గత నెల 28న బోనాల వరుణ్ కుమార్ అనే వ్యక్తి కలెక్టరెట్లోని ప్రజావాణిలో ఫిర్యాదు చేసిన అధికారులు ఎటువంటి చర్యలు తీసుకోలేదని ఆవేదన వ్యక్తం చేశాడు.ఈ విషయమై ఆలయ ఈవో ను వివరణ కోరగా సిబ్బంది కొరత ఉన్నపుడు భక్తుల రద్దీ అధికంగా ఉన్న సమయంలో అందుబాటులో ఉన్న సిబ్బందిని వినియోగించుకోవడం జరుగుతుందని,అంతకు మించి ఇందులో ఎలాంటి అవకతవకలకు తావు లేదని ఈవో తెలిపారు.



# కాంగ్రెస్ నేతకు ప్రభుత్వ విప్ పరామర్శ



**కొడిమ్యాల,ఆగస్టు 16,(ప్రజాజ్యోతి):**
మండలం నాచుపల్లి గ్రామంలో ఈ నెల7న జరిగిన కాంగ్రెస్ నాయకుడు ఫ్యాక్స్ చైర్మన్ మెన్నేని రాజనర్సింగరావు తల్లి హత్య జరగగా శనివారం వారి కుటుంబాన్ని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పరామర్శించారు.ఈ సందర్భంగా మృతురాలి చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు.అనంతరం హత్య జరిగిన తీరుపై ఆరా తీశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు చిలివేరి నారాయణ,గాజుల అజయ్,చిత్ర చింటు,గోల్కొండ రాజు,అంతడుపుల జలెందర్,ముమ్మడి స్వామి,గోవికారి గౌతమ్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ ప్రమాద బాధితుడ్ని పరామర్శ


## రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వడి కృష్ణారావు

**కోరుట్ల ఆగస్టు 16 ప్రజాజ్యోతి ప్రతినిధి:**కోరుట్ల మండలం యూసుఫ్ నగర్ గ్రామానికి చెందిన రైతు మరి పెల్లి రాములు విద్యుత్ ప్రమాదానికి గురి అయి చేతును, కోల్పోగా రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులుజువ్వడి కృష్ణారావు మరి పెల్లి రాములును పరామర్శించారు. ప్రమాద వివరాలు తెలుసుకొని ప్రభుత్వపరంగా సహాయం చేస్తామనిహామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జువ్వాడి కృష్ణారావు వెంట స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు మండల కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ అధ్యక్షులు ముక్కెర లింబాద్రి, గుగ్గిల సురేష్ గౌడ్, కోరుట్ల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొంతం రాజం, ఎల్లేటి మహిపాల్ రెడ్డి, గోపు సురేష్,రాజేందర్, గంగరాజాం లు ఉన్నారు.



# సీఎం సహాయనిధి ద్వారా 60 వేల చెక్కును అందజేసిన ఎమ్మెల్యే సంజయ్ కుమార్

**జగిత్యాల టౌన్,ఆగస్టు 16, (ప్రజాజ్యోతి):**జగిత్యాల పట్టణ భవాని నగర్ కు చెందిన దాస శ్రీనివాస్ కు సీఎం సహాయనిధి ద్వారా మంజూరైన 60000 వేల రూపాయల విలువగల చెక్కును జగిత్యాల ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో లబ్ధిదారుకు అందజేసిన శాసన సభ్యులు డా సంజయ్ కుమార్.ఈ కార్యక్రమంలో నాయకులు అడువల లక్ష్మణ్ నక్కల రవీందర్ రెడ్డి క్యాదసు నవీన్ శ్రీరామ్ భిక్షపతి యవుసం గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.



# భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో  పలు ప్రాంతాలకు పరిశీలన

**- మంచిర్యాల డిసిపి ఏ భాస్కర్**

**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి ,(ప్రజా జ్యోతి), ఆగస్టు 16:** రామగుండం పోలీస్ కమిషనర్  ఆదేశాల మేరకు, మంచిర్యాల డిసిపి ఏ భాస్కర్ స్థానిక పోలీస్ అధికారులతో కలిసి వరద ప్రభావిత ప్రాంతాలను సందర్శించారు రాళ్లవాగు, మంచిర్యాల, లక్సెట్టిపేట్ పరిధిలోనీ గ్రామాలు గంపలపల్లి, కొమ్ముగూడెం, గోదావరి నది పరివాహక ప్రాంతాలు, చెరువులు, వాగులు, వంతెనలు ప్రధాన రహదారులను సందర్శించి పరిస్థితిని సమీక్షించారు. ఈ సందర్భంగా డీసీపీ  మాట్లాడుతూ .. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా, వివిధ శాఖలతో సమన్వయం చేసుకుంటూ ప్రణాళికాబద్ధంగా చర్యలు తీసుకుంటున్నాము అన్నారు.  వర్షాల ప్రభావం, వరద పరిస్థితుల్లో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ప్రజలకు ఎప్పటికప్పుడు సామాజిక మాధ్యమాల ద్వారా ప్రజలకు  అవగాహన కల్పిస్తున్నాము అని తెలిపారు. అలాగే వివిధ గ్రామాలకు అనుసంధానంగా ఉన్న కల్వర్టు, బ్రిడ్జిలు నీటిమునిగే ప్రమాదం ఉన్నందున, వరద నీటి ఉధృతిని అంచనా వేయకుండా నదులు, వాగులు, కాలువలు, కుంటలు దాటే ప్రయత్నం చేయకూడదు



అన్నారు .వర్షాల కారణంగా ప్రజలు అనవసరంగా బయటకు వెళ్లకుండా, జాగ్రత్తలు పాటించాలని సూచించారు.అత్యవసర సహాయం కోసం ప్రజలు 100 నంబర్‌కు కాల్ చేయవచ్చు అన్నారు.డిసిపి  వెంట మంచిర్యాల పట్టణ ఇన్స్పెక్టర్ ప్రమోద్ రావు, లక్షెట్టి పేట్ సిఐ రమణమూర్తి , ఎస్ఐ సురేష్ తదితరులు ఉన్నారు.

# ఆర్ ఎఫ్ సి ఎల్ ప్లాంట్ ను సందర్శించిన రామగుండం ఎమ్మెల్యే

**సమస్యలు పరిష్కరించాలని యాజమాన్యానికి వినతి**

**గోదావరిఖని , ఆగస్టు 16(ప్రజా జ్యోతి) :** రామగుండం ఎమ్మెల్యే  రాజ్ ఠాకూర్ మక్కాన్ సింగ్  ఆర్ ఎస్ సి ఎల్ ను సందర్శించారు. ఈ సందర్భంగా ప్లాంట్ అధికారులను అడిగి వివరాలు తెలుసుకున్నారు.అనంతరం ఫ్యాక్టరీ నిర్మాణంలో జరిగిన అవకతవకలు,రాష్ట్రానికి రావలసిన యూరియా తో పాటు అనేక అంశాలతో కూడిన మెమోరండంను సంబంధిత మంత్రిత్వ శాఖ కు అధికారుల ద్వారా అందజేశారు.అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆర్ ఎఫ్ సి ఎల్ ప్లాంట్ 2021 లో ప్రారంభం అయినప్పటినుంది అమ్మోనియా పైప్ లైన్ లికేజ్ వల్ల ఉత్పత్తి ఆగిపోఉందని,పైప్ లైన్ నిర్మాణం నాసిరకంగా ఉండడంవల్ల అమ్మోనియా లీక్ అయి ఈ ప్రాంత ప్రజల ప్రాణాలకు ముప్పు వాటిల్లే అవకాశం ఉందని,ఈ పైప్ లైన్ నిర్మాణంపై సీబీఐ తో గాని ఎక్సపర్ట్ కమిటీతో విచారణ చేపట్టాలని,ఈ పైప్ లైన్ నిర్మించిన కంపెనీ ఈ ఐ ఎల్ నుండి పెనాల్టీ వసూల్ చేయాలని,సీన్స్ట్రక్షన్,ఎరక్షన్ ప్రాబ్లేమ్ ను వెంటనే సరి చేయాలని,తెలంగాణాకు యూరియా కొరత లేకుండా చూసేందుకుగా యూరల్ డిషల్ గాను రాష్ట్ర ప్రభుత్వం 11శాతం పెట్టుబడి పెట్టి ప్రాజెక్టు నిర్మాణానికి క్లియరెన్స్ ఇచ్చిందని,50 శాతం యూరియా తెలంగాణాకు ఇస్తామని ప్లాంట్ నిర్మాణ సమయంలో హామీ ఇచ్చినట్లు గుర్తు చేశారు.ఇప్పటివరకు అమలు జరగడం లేదన్నారు.గత ఏడాది కంటే ఈ సంవత్సరం సాగు పెరిగిందని,అదనంగా యూరియా సప్లై చేయాలసింది పోయి తెలంగాణాకు ఇవ్వవల్సిన యూరియా కోటాలో లక్ష టన్నుల యూరియా తగ్గించారని ఆరోపించారు.మే,జూన్,జులై,కోటాలో  సగం కూడా ఇవ్వలేదని,ఆగస్ట్ లో 65 వేల టన్నులకు గాను 20 వేల టన్నులే ఇచ్చారని,ఇప్పుడు మల్లి ఫ్యాక్టరీ షట్ డౌన్ అయిందన్నారు.జెడ్ ఎల్ డి జీరో లెవెల్ డిశ్చర్జ్ ప్లాంట్ ను ఉత్పత్తికి ముందే నిర్మించాలి కానీ 4సంవత్సరాలుగా టెండర్ కాల్ ఫర్ చేసి వాళ్లకు సంబంధించిన కాంట్రాక్టర్  రాకపోవడం తో వాయిదా



వేయడం సరికాదన్నారు.రామగుండం ప్రజలు కాలుష్యంతో ఇబ్బందులు పడుతూ ప్రాణాలు పోగొట్టుకుంటున్నారని,వెంటనే జెడ్ డి ఎల్ ప్లాంట్  నిర్మాణం చేపట్టాలని,ప్రాజెక్టు నిర్మాణ లోపాలతో వరుసగా షాట్ డౌన్ అవుతుందని,దీనివలన రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని వాపోయారు.నిర్ణయాలు తీసుకోవడంలో జాప్యం,ఫ్యాక్టరీ హెడ్ ఆఫీస్ ఇక్కడ లేకపోవడం కారణంగా అనేక సమస్యలు తలెత్తుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.వెంటనే నోయిడా నుండి కేంద్ర కార్యాలయాన్ని రామగుండానికి తరలించాలని డిమాండ్ చేశారు.ఇప్పటికైనా ఫ్యాక్టరీ యజమాన్యం గాని కేంద్ర ప్రభుత్వం గాని స్పందించి సరియైన నిర్ణయం తీసుకోవాలని,రైతులకు సకాలంలో యూరియా అందించాలని,ప్రభావిత ప్రాంతాల్లో నివసిస్తున్న ప్రజల ఆరోగ్యాలను దృష్టిలో ఉంచుకొని పలు సవరణలు చేయాలని,వీర్లపల్లి గ్రామాన్ని ఆర్ అండ్ ఆర్ కింద ఇతర ప్రాంతాలకు తరలించి వారిని ఆదుకోవాలని డిమాండ్ చేశారు.లేనిపక్షంలో కేంద్ర ప్రభుత్వంపై ప్రజలు పెద్ద ఎత్తున తిరగబడతారని హెచ్చరించారు.

# జంగాలపల్లిలో నీరు చేరిన ఇండ్లను పరిశీలించిన ఈదునూరి రవి

**ఎమ్మెల్యే ఆదేశాలతో జెసిపి ద్వారా కాలువ తీసి  నీళ్లు  తొలగింపు**

**ఎన్టిపిసి ,(ప్రజాజ్యోతి) ,ఆగస్టు 16:** శనివారం కురిసిన భారీ వర్షానికి రామగుండం కార్పొరేషన్ రెండో డివిజన్  జంగాలపల్లిలోని 15 కుటుంబాల ఇండ్ల లోకి నీళ్లు చేరి చాలా ఇబ్బందులు పడ్డారు. ఈ విషయం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ  డివిజన్ అధ్యక్షుడు ఈదునూరి రవి నీట మునిగిన ఇండ్లను పరిశీలించారు. ఈ విషయాన్ని రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ కి తెలియజేశారు. ఎమ్మెల్యే స్పందించి వెంటనే సంబంధిత మున్సిపల్ అధికారులతో మాట్లాడి నీళ్లు తొలగించాలని ఆదేశించారు. మున్సిపల్ అధికారులు జెసిబి సహాయంతో కాలువ తీసి ఇళ్లల్లో చేరిన నీరును తొలగించారు. డివిజన్ ప్రజలు ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ కి , మున్సిపాలిటీ మున్సిపల్ సిబ్బందికి, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఈదునూరి రవికి కృతజ్ఞతలు తెలిపారు.





# వరకట్న వేధింపులకు గురిచేసిన వ్యక్తిపై కేసు నమోదు

**కోనరావుపేట:16(ప్రజా జ్యోతి):** వరకట్న వేధింపులకు గురిచేసిన వ్యక్తిపై కేసు నమోదు చేసినట్లు కొనరావుపేట ఎస్సై కే ప్రశాంత్ రెడ్డి తెలిపారు కోనరావుపేట మండలం అజ్మీర తండ కు చెందిన లకావత్ జ్యోతిర్మయిని 2018 లో కొడిమ్యాల మండలం సూరంపేటకు చెందిన భుక్య రమేష్ తో వివాహం జరుగగా గత కొన్ని రోజుల నుండి రమేష్ తన భార్య జ్యోతిర్మయిని అదనంగా ఐదు లక్షల వరకట్నం తేవాలని శారీరకంగా మానసికంగా వేధించగా శనివారం రోజున జ్యోతిర్మయి కోనరావుపేట పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయడంతో ఎస్సై కే ప్రశాంత్ రెడ్డి వరకట్న నిషేధ చట్టం కింద కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నట్లు తెలిపారు.

# నిజమైన భారతరత్నం దివంగత ప్రధాని వాజపాయి

**-ఆయన మార్గంలోనే బిజెపి ప్రభుత్వం..**




**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి,( ప్రజాజ్యోతి) ఆగస్టు16:** దివంగత మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజపాయ్ హయాములోనే భారత అభివృద్ధి శఖం ప్రారంభం అయ్యిందని బిజెపి నేతలు కొనియాడారు. వాజపాయ్ వర్ధంతిని పురస్కరించుకొని జిల్లా కేంద్రంలో శనివారం ఆయనకు ఘన నివాళీ అర్పించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ, వాజపాయి నిబద్ధత, స్వావలంబన వల్ల దేశంలో అభివృద్ధి గణనీయంగా జరిగిందని తెలిపారు. బలమైన, సంపన్నమైన సమాజాన్ని నిర్మించడానికి తన జీవితాంతం పని చేశారని తెలిపారు. అందుకే ఆయన నిజమైన భారతరత్నమయ్యారని అభిప్రాయం వ్యక్తం చేశారు. ఆయన అడుగుజాడల్లోనే ప్రస్తుత నరేంద్రమోదీ ప్రభుత్వం అద్భుత విజయాలను సాధిస్తోందని స్పష్టం చేశారు. వాజపాయ్ ఆదర్శాలను పుణికిపుచ్చుకొని యువత ముందుకు సాగాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి మండల అధ్యక్షులు రమేష్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పర్వతాలు, సీనియర్ నాయకులు పోలసాని సంపత్ రావు, జిల్లా కౌన్సిల్ నెంబర్ కావేటి రాజగోపాల్, పట్టణ ప్రధాన కార్యదర్శి గుడ్ల సతీష్, మోసంపల్లి శ్రీధర్, పడాల శ్రీను, పడాల వీరేశం, నక్క శ్రీనివాస్, పోగుల రాజు, మధుకర్, అంజి, శివ, పాల్గొన్నారు.

# ఘనంగా కృష్ణాష్టమి వేడుకలు

**కోనరావుపేట:ఆగస్టు.16(ప్రజా  జ్యోతి):** కోనరావుపేట మండలంలోని





ధర్మారం గ్రామంలో శ్రీకృష్ణ యాదవ సంఘం ఆధ్వర్యంలో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీకృష్ణునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అలాగే నిమ్మపెల్లి గ్రామంలో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహించారు సాయంత్రం గ్రామంలో ఉట్టి కొట్టే తంతును నిర్వహించి సంబరాలు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో యాదవ సంఘం నాయకులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# మెడికల్ బోర్డు లోపాలను సరి చేయండి

## సింగరేణి ఆర్జీవన్ జీఎం కు ఐఎఫ్టియు వినతి



**గోదావరిఖని , ఆగస్టు 16(ప్రజా జ్యోతి):** సింగరేణి మెడికల్ బోర్డు లో ఉన్న లోపాలను సరిచేయాలని గోదావరి లోయ బొగ్గు గని కార్మిక సంఘం (ఐఎఫ్ టి యు) విజ్ఞప్తి చేసింది. ఈ మేరకు శనివారం యూనియన్ నాయకులు సింగరేణి ఆర్జీవన్ జిఎం కార్యాలయంలో జీఎంకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు ఈ. నరేష్ మాట్లాడుతూ 55 మంది కార్మికులు దీర్ఘకాలిక జబ్బుల తో కంపెనీ హాస్పిటల్ లో వైద్యం తీసుకుంటూ నిత్యం మందులతో జీవితం గడుపుతున్నారని, గత 31న మెడికల్ బోర్డుకు హాజరైన వారిలో 5 గురిని అన్ఫిట్ చేసి మిగిలిన వారిని తిరస్క రించడం సరికాదన్నారు. బోర్డు ఫిట్ చేసిన వారిలో తీవ్ర గుండె జబ్బులు, మూత్రపిండాలు, ఊపిరితిత్తులు, పక్షవాతం తదితర అనేక రకాలైన జబ్బులతో విధులకు హాజరుకాలేని కార్మికులను కూడా విధులకు హాజరు కావాలని చెప్పడం అమానవీయమన్నారు. జబ్బులతో బాధపడేవారు విధులకు గైర్హాజరు అయ్యే వృద్ధుల కన్నా నవ యువకులైన వారి వారసులకు ఉద్యోగం ఇస్తే ఉత్పత్తి, ఉత్పాదకత పెంచడానికి అవకాశం ఉంటుందన్నారు. కార్మికులను కుదించాలనే యాజమాన్యం కుట్రలో భాగంగా కార్మికులను మానసిక, శారీరక వేధింపులకు గురిచేయడం కార్మిక వ్యతిరేకమైనదన్నారు. మెడికల్ బోర్డుకు దరఖాస్తు చేసిన వారిలో 32 మందిని ఫిట్ చేస్తూ బోర్డు నిర్ణయం తీసుకుందని, అందులో 17 మందిని తమ డిసిగ్నేషన్లకు అన్ఫిట్ చేసి తక్కువ స్థాయి డిజైనేషన్ కు మార్చారని, ఇది కంపెనీలో అమలులో ఉన్న ఒప్పందాల ప్రకారం సూటబుల్ జాబ్ ఇవ్వాల్సి ఉండగా సూపర్వైజ ర్లను జనరల్ మజ్దూర్లుగా ఫిట్ చేయడం గత ఒప్పందాలకు వ్యతిరేకమైనదన్నారు. మెడికల్ బోర్డు తీసుకున్న నిర్ణయం సింగరేణి వ్యాప్తంగా కార్మికులందరిలో భయానక పరిస్థితి కలిగిస్తుందని ఆందోళన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా యాజమాన్యం పునరాలోచించి మెడికల్ బోర్డు ను సవరించాలని, వివిధ రకాల జబ్బులతో డ్యూటీ చేయలేక సర్వీస్ నుంచి అన్ఫిట్ చేయాలని దరఖాస్తు చేసిన కార్మికులందరినీ అన్ఫిట్ చేసి వారి వారసులకు కారుణ్య నియామకాల పద్ధతిలో ఉద్యోగాలు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో గోదావరి లోయ బొగ్గు గని కార్మిక సంఘం (ఐఎఫ్ టి యు) రాష్ట్ర ఉపాధ్యక్షులు ఈ. నరేష్, రామగుండం రీజియన్ కార్యదర్శి ఈదునూరీ రామకృష్ణ, నాయకులు ఐ. రాజేశం, ఆర్జీవన్ అధ్యక్షులు ఎస్. ప్రసాద్, నాయకులు పి. మొండయ్య, ఏ. చంద్రయ్య, గుండేటి మల్లేశం, చింతల శేఖర్, ఎన్ సి బాబు, అవినాష్ పాల్గొన్నారు.

# షాట్ పుట్ విభాగంలో దార రోహిత్ కు ద్వితీయ బహుమతి



**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి(ప్రజా జ్యోతి),, ఆగస్టు 16:** తెలంగాణ సాంఘీక సంక్షేమ గురుకుల పాఠశాల/ కళాశాల బాలురు మంథని లో శుక్రవారం రోజున 79వ స్వాతంత్ర్య దినోత్సవం పురస్కరించుకొని క్రీడా పోటీలను నిర్వహించుకున్న సందర్భంగా తెలంగాణ గురుకులాల పేరెంట్స్ అసోసియేషన్ టి జి పి ఏ రాష్ట్ర ఉపాధ్యక్షులు, రాష్ట్ర నిజ నిర్ధారణ కమిటి కన్వీనర్, ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఇంచార్జ్ మంథని గురుకుల పేరెంట్స్ కమిటి చైర్మన్ దార మధు ద్వితీయ పుత్రుడు దార రోహిత్ షాట్ పుట్ విభాగంలో ద్వితీయ బహుమతి సిల్వర్ మెడల్ సాధించారు. ఇట్టి బహుమతిని ప్రిన్సిపాల్ మరియు తండ్రి చేతుల మీదుగా అందుకున్నాడు. ఈ సందర్భంగా దార మధు మాట్లాడుతూ తన కుమారుడికి తన చేతుల మీదుగా బహుమతిని ప్రదానం చేయడం చాలా ఆనందంగా ఉందని మరియు తమ పిల్లలు చదువుల్లో ఆటల్లో విజేతలుగా నిలిస్తే తల్లితండ్రులకు అంతకుమించన ఆనందం మరి ఏమీ ఉండదని అన్నారు. అందుకని తల్లితండ్రులు పాఠశాలకు వచ్చినప్పుడు తమ పిల్లల యొక్క ఆటల మరియు చదువు యొక్క ప్రగతిని తెలుసుకోవాలని పేర్కొన్నారు. అలాగే పి డి బి. రమేశ్, పి ఇ టి పి. పుష్పలత లకు కృతజ్ఞతలు తెలియజేశారు.

# ముంపు ప్రాంతాల్లో పర్యటించిన రామగుండం ఎమ్మెల్యే




**గోదావరిఖని , ఆగస్టు 16(ప్రజా జ్యోతి) :** వర్షాకాలం దృష్టిలో పెట్టుకొని రామగుండం నియోజకవర్గంలోని ముంపుకు గురయ్యే ప్రాంతాలలో ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ మక్కాన్ సింగ్ పర్యటించారు. శనివారం తెల్లవారుజాము నుంచి తీవ్రస్థాయిలో వర్షం కురుస్తున్నప్పటికీ అధికారులు, పార్టీ శ్రేణులతో కలిసి లోతట్టు ప్రాంతాలకు స్వయంగా వెళ్లి అక్కడి పరిస్థితులను పరిశీలించారు. స్థానిక సప్తగిరి కాలనీ, పరిసర ప్రాంతాలలో పరిస్థితిని సందర్శించి అక్కడి ప్రజలను కలిసి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఇటీవల కాంగ్రెస్ ప్రభుత్వం నిర్మించిన ప్రధాన డ్రైనేజీలను పర్యవేక్షించారు. ఎప్పటికప్పుడు వరద నీరు మురికి కాలువల నుంచి వెళ్తుండడంతో లోతట్టు ప్రాంతాలకు ఎలాంటి ప్రమాదం లేదన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ బిఆర్ఎస్ ప్రభుత్వం ప్రజలను మభ్యపెట్టి వాన కాలంలో ఇక్కడి ప్రజలను చాలా ఇబ్బందులకు గురిచేసిందని విషయం గుర్తు చేశారు. వర్షాకాలం వచ్చిందంటే ఏకంగా పడవలు వేసుకొని ప్రజలను వారి ఆస్తులను కాపాడే పరిస్థితి ఉండేదని అన్నారు. భవిష్యత్తు అవసరాల దృష్ట్యా ఈ ప్రాంతంలో అభివృద్ధి చేస్తున్నామని పేర్కొన్నారు. ఈ క్రమంలో ప్రధాన నాలాలను నిర్మించడం వల్ల వాటిని ఆనుకొని ఉన్న ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఉన్నాయన్నారు. ప్రమాదం వచ్చినప్పుడు వారిని కాపాడడమే కాకుండా అలాంటి పరిస్థితులు రాకుండా ప్రజలకు ముందస్తు చర్యలను చేపట్టడమే రేవంత్ రెడ్డి ప్రభుత్వ లక్ష్యమన్నారు. వర్షాకాలం ముగిసే వరకు ఎక్కడ ఎలాంటి ఇబ్బందులు లేకుండా అధికారులు పార్టీ శ్రేణులు ప్రజలకు అందుబాటులో ఉండాలని సూచించారు. కార్పొరేషన్ లో ప్రత్యేక హెల్ప్ డెస్క్ ను ఏర్పాటు చేస్తున్నట్లు ఎమ్మెల్యే చెప్పారు.

# కాల్వ శ్రీరాంపూర్ మండల కేంద్రంలో ఘనంగా కృష్ణాష్టమి వేడుకలు



**కాల్వ శ్రీరాంపూర్ ప్రజా జ్యోతి ఆగస్టు 16:** కాల్వ శ్రీరాంపూర్ మండల కేంద్రంలో గల కృష్ణ అష్టమి సందర్భంగా ఉట్టిగొట్టే కార్యక్రమాన్ని యాదవ సంఘం ఆధ్వర్యంలో శనివారం రోజున ఘనంగా నిర్వహించారు ఉత్సాహం చూపించారు విజేతలకు బహుమతి ప్రధానం చేశారు ఈ కార్యక్రమాన్ని చూడడానికి గ్రామంలోని ప్రజలు తండోపతండాలుగా కదలి వచ్చారు.

# ఘనంగా మాజీ ఎమ్మెల్యే జన్మదిన వేడుకలు



**సుల్తానాబాద్ ఆగస్టు 16 (ప్రజా జ్యోతి):** పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే గుజ్జుల రామకృష్ణారెడ్డి జన్మదిన సందర్భంగా శనివారం సుల్తానాబాద్ పట్టణంలో బిజెపి నాయకుల ఆధ్వర్యంలో మాజీ ఎమ్మెల్యే గుజ్జుల రామకృష్ణారెడ్డికి నీ గజమాలతో సత్కరించి శాలువా కప్పి కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేసి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో కడారి అశోక్ రావు మిట్టపల్లి ప్రవీణ్ కూకట్ల నాగరాజ్ కన్నం అంజయ్య పల్లె తిరుపతి. రాజు. కందునూరి కుమార్ చిట్టవేణి సదయ్య కామణి రాజేందర్ ప్రసాద్ గర్రెపల్లి నారాయణస్వామి తో పటు బిజెపి నాయకులు అభిమానులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# నాణ్యత ప్రమాణాలు పాటించడం లేదని.. కల్వర్టు పనులను అడ్డుకున్న గ్రామస్తులు

**కోనరావుపేట:ఆగస్టు.16(ప్రజా జ్యోతి):** కల్వర్టు పనుల్లో కాంట్రాక్టర్ నాణ్యత ప్రమాణాలు పాటించడం లేదని గ్రామస్తులు పనులను అడ్డుకున్నారు. కోనరావుపేట మండల కేంద్రానికి వెళ్లే ప్రధాన రహదారి పై కల్వర్టు పైనుండి నిత్యం ప్రాజెక్టు నీరు ప్రవహిస్తుండడంతో కల్వర్టు ధ్వంసమయ్యింది. కల్వర్టు నిర్మాణం చేపట్టిన కాంట్రాక్టర్ పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటించకుండా పైపుల మధ్యలో కాంక్రీట్ వేయాల్సి ఉండగా, పక్కనే ఉన్న బురద మట్టి పెద్ద పెద్ద రాళ్లను వేసి తూతూ మంత్రంగా పనులను చేయిస్తున్నాడు. దీంతో గ్రామస్తులు పనులను అడ్డుకొని పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటించాలని డిమాండ్ చేశారు. కొన్ని ఏళ్ల పాటు మన్నికగా ఉండాల్సిన కల్వర్టు పైపులకు సరైన సిమెంట్ కాంక్రీటు వంటివి వేయకుండానే పూర్తి నాణ్యత లోపంతో పనులను చేయిస్తున్నారు. ఇదంతా అధికారుల కళ్ళముందే జరుగుతున్న పట్టించుకోకపోవడం వారి అలసత్వానికి నిదర్శనం అన్నారు. ఇప్పటికైనా కాంట్రాక్టు పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటించేలా పనులను చేపట్టాలని, సదరు కాంట్రాక్టర్ పై చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరారు.



